# ధనికుల దౌర్జన్యము సాగుతుందా?

రచయిత :

ఉభయ భాషాప్రవీణ కె. వి. ఆర్. ఆచార్య

౧

సంస్కారంలేని ముద్దు ముంగురులలో నుండి జలదజ్జాలవంటి నేత్రమీనాల్ని నాచులోని చిఱుచేపల్లాగా కదలిస్తూ, అసంధ్యారాగ రక్తిమలో తేమూవిగున్న నీడ కూర్చుని 'వరలచ్చి' మగడి శ్యామసుందర విగ్రహంలోని లావణ్యాన్ని పానంచేస్తూన్నది తీరికగా. ఇంతవరకూ పొలంలో కూలిపనిచేసుకొని అలసి సొలసి వచ్చిన రాముడికి ప్రియురాలి ప్రేమార్ద్ర వీక్షణాలు ఎంత హాయిని సంతోషాన్ని కలిగిస్తాయో చెప్పశక్యంలేదు. కూలీనాలీ చేసుకొనే నామాస్వపు జాతిలో పుట్టినా ఆదంపతుల అన్యోన్యసౌహార్దం అలా కలసిపోయింది. ఇరవై యెనిమిది వత్సరాల ఎలప్రాయపువాడు మన రాముడు. ఉన్నత జాతుల్లోలాగ పదిహేనేళ్ల వాడికి 14 ఏళ్ళ 11 నెలల 29 రోజుల పిల్లనీ ముడిపెట్టరు కనుక వరలచ్చి వయస్సు 18 కి మించదు. రాముడి శరీరం చాలా దృఢమయింది. కంచులాగా ఖంగునమోగేంత బిరుసు. అంటే కోమలం కాదేమోనని అనుకోవద్దు. ఆజానుబాహువులూ- చంద్రబింబంలాంటి మొగమూ. తతిమ్మా అవయవ సౌష్టవం చెప్పనక్కరలేదు. అన్నిటికన్నా వరలచ్చి మనసుని దొంగిలించినవి-. అకొదమ తుమ్మెద రెక్కల్లాంటి గండు మీసాలు. ఆమీసాలక్రిందుగా ముత్యాలవంటి పలువరుసలో నుండి చిందిపడే జిలుగు నవ్వుల వెన్నెలలకు వరలచ్చి మతిమతీ ముఱిసిపోతూంది. అదీకాక వరలచ్చి గుణగణాల్ని పట్టిచూస్తే ఏమహావంశంలోనో పుట్టవలసిన పిల్ల అనుకోవలసిందే. ఆమె కేవలం తన మగడి శారీర సౌందర్యానికే ముగ్ధురాలయిపోలేదు. అంతరిక ప్రేమనూ, ఆత్మ సౌందర్యాన్నిగూడా ఒకపిసరు గుర్తించిందనుకొంటాను. కనుకనే దానికి మగడంటే అంత ప్రేమ. అత్తా మామా ఎవరూలేరు గాన కొత్తగా కాపురానికొచ్చినప్పటికీ ఇద్దరి మధ్యా సిగ్గుతెరలు చిటికిపోయి, ఎడారిలోని రోడ్డులా నిరవరోధంగాఉంది వాళ్ళసింగారం.

ఇన్ని లక్షణాలు కుదిరినప్పటికీ దరిద్రదేవత వాళ్ళనెత్తిన తాండవిస్తూనే ఉంది మొదట నుండీ. వరలచ్చి పుట్టింటివాళ్లు బీదలైనా అత్తవారైనా కాస్త తినా గుడవా ఉన్నవాళ్లు దొరక్కూడదూ? పాపం ఆదరిద్ర పెద్దమ్మ కదీలేదు. అలాంటి భాగ్యమేడుంటే చెట్టుకిందఉండే కర్మమెందుకు?

పగలు వద్దుదంచి సంపాదించిన నూకలుంటే అపూటకు కాచుకొని తాగారు. ఇక నిత్యజీవనంలో మగడు ఆ సాములవద్ద కూలిచేసుకొని డబ్బులో గింజలో, సంపాదిస్తాడు. వర

లచ్చి వడ్లదంపుకువెళ్ళి రోజుకొక తవ్వెడు
నూకలు తెస్తుంది. ఆనూకలతో ఒకపూట,
కాలక్షేపం జరిగిపోతూంది. పోగా మిగతా
సగం వెనకవేసుకొంటున్నారు పిల్లో బీరకా
యోనని.

ఇద్దఱూ ఒకేతావుకు కూలికి వెళ్దా
మంటే ఆకాలంలో అలాంటి వసతి కుదిరింది
కాదు పాపం. ఇరువదినాలుగు గంటలూ తని
వితీరకుండా ఒకొళ్లెదుటొకళ్లుండాలని వాళ్ళ
కోరిక. కాని దౌర్భాగ్యపు దరిద్రదేవత దీ
న్నెలా సహిస్తుంది ? పోసి నెల కొకరోజన్నా
కూలికెళ్ళకుండా ఉందామంటే, ఒంట్లో ఓపి
కున్నరోజుల్లో ఆలాచెయ్యడం ఉచితమని తో
చలా. సరే పాపం ఏంచేస్తారు ? అలాగే కా
లం వెళ్ళదీస్తున్నారు. అవి వేసవికాలం రో
జులుకనుక చినుకూచి తడీ భయంలేకుండా
ఆచెట్టుక్రిందే రేణ్నెల్లపాటు కళ్లుమూసుకో
వాలనుకొన్నారా దంపతులు. లేకపోతే ఊళ్లో
ఏ ఆసమిచావడిలోనైనా కాస్త చోటు
దొరక్కపొయ్యేదిగాదు అదీకాక వీళ్లు దక్షి
ణాదినుండి అప్పుడే రావడంచేతగూడా అ
లాంటి వసతికై రాముడు ప్రయత్నించలేదు.
రాముడు మాటమాత్రమన్నా అంటే ఎవ
రైనా పోనీ వాణ్ణిచూచి కాకపోయినా వర
లచ్చి మొగాన్నన్నా చూచి కాస్తజాగా
చూపించేవాళ్లే.

౨

ఒకనాటి పున్నమరాత్రిఅది. గ్రీష్మచం
ద్రుడు తెల్లనిమబ్బు పరుపుమీదపడుకొని,
జగత్కారాన్ని వెండితీగెల పంజరంలోబెట్టి
వినోదిస్తున్నాడు. గాలితెమ్మెరలు అప్పుడ
ప్పుడే దోరగాపండుతూ ఉన్నమామిడిపండ్ల
సౌగంధ్యాన్ని మోసుకొచ్చి బేరమాడుతు
న్నవి. ప్రకృతి నీరవంఅయిఉన్నది. కొలది
కాలంక్రిందే పిల్లలుగా తయారైన తమసం
తానాన్ని కాపాడుకోవడానికికాబోలు అపుడ
ప్పుడు మెల్లమెల్లగా పక్షులుమటుకు మధు
రరుతాల్ని చేస్తున్నవి. ఇలాఉన్నా వరల
చ్చికీ రాముడికీ ఇంకాప్రొద్దుగూకలా. ఎవే
వోనవ ప్రణయరాగాల్ని ఆలపిస్తుంది ఆమి
థునం ఆశాంతయామినిలో. నీచకులంకులం
లో నైచ్యమేమిటి గుణంలోగాని ఎలాపుట్టి
ఎలాపెరిగినా, అలగా జాతివాళ్లందరివలే తగ
వ్వులాడటంమటుకు వాళ్లచరిత్రలో లేనేలేదు.
ఈ అనుకోలదాం పత్యంనాకు ఏదోఉన్నత
జాతులమని చెప్పుకొనేవాళ్లల్లోగూడా కనప
డలా నిజానికి.

వరలచ్చి మరగాళ్ళతోకూచుని మగడి
కాళ్లు పిసుకుతూఉంది. ఏవేవో ఊహాడోలి
కల్లో ఊపుతున్నాడు రాముడు వరలచ్చిని.
ఇట్లాఉండగా వేడినీటిచుక్కలురెండు రాము
డికాళ్ళమీద కాగినచమురు బొట్లులాపడ్డవి.
హద్దులేనివలపు సముద్రలో ముగ్ధయానం
చేసేటప్పుడిదేమిటా, అని వాడిగుండెపగిలి
పోయింది. దిగ్గునలేచాడు. వరలచ్చిని కౌగిలి
లోకితీసికొని తనగుండెలమీద ఆబిడ్డమొ
గాన్ని అణచిపెట్టి ముంగుర్లుసవరిస్తూ 'ఎం
దుకే ఏడుస్తావని' రుద్ధకంఠంతో అడిగాడు.

'నాకూ నీకూదూరం అయ్యేరోజులొచ్చి
నయి. అయినా నాబ్రతుకునుగూర్చి నేనేడ
వడంలేదు. నారెండో ప్రాణంలాగాఉన్న నీక
ష్టాలకై ఏడుస్తున్నాను.'

'ఎంటటా మాట్లాడుతున్నావు. ఇందా
కణ్నుంచీ ఉన్నసంతోసం. ప్రేమా, ఏమయి
పోయింది? ఇంతలో నేనన్ను ఏదోలోకంలో
నెట్టేశావు. అసలేంటోచెప్పు ! ముందుగా
నే నామీద పిడుగుబడేస్తే చచ్చిపోనూ? ఏం
టోచెప్పు' 'మొన్న నిన్నుకూలికి దీసుకపో

మెనే- ఆకాపాయన, ఇవ్వాళ జాంపాదేల షొచ్చి ఏంటోమాటలడిగాడు. నీవేమో ఆయన చావడిలోఉంటామని అడిగావట. ఆయనమాటల్లో నాకుఅనుమానం కనపడుతూ ఉంది. నేను అందరి- కూలిపడుచుల్లాగ చలాకీకి, ఎగతాళికి, మనిషినిగాను మనఊళ్లో 'రామాయణం' చదివి చెప్పేటప్పుడు సీతమ్మారికష్టాలువిన్నాను. అప్పుడునుండి నాకిలిపితనం, అదిపోయి మారిపోయాను. నీవంటే నామనసు ఎలాఅయిపోతుందో చెప్పటానికి మాటలు తెలియవు. ఇలాంటియి అన్నీ నాకు దేముడుకూరుస్తున్నాడు.' 'పిచ్చిదానా! ఈమాత్రానికే భయంఎందుకు? ఎచ్చుతుగ్గోస్తే ఊరేఉంది పెద్దమనుషులే ఉన్నారు. ఇంత పిరికిగుండె దానివనే మొన్నమీయమ్మ కూడా చెప్పింది. నీకేంబయంలేదు. ధైర్యంగాఉండు. కాస్తతొలకరించి వానాకాలం ఒస్తే ఇద్దరమూకలిసే కూలికివెడదాము. అందాక నీవువడ్లదంపుకు వెళ్ళనేవొద్దులే'

'ఆయన చివరికి రేపుమాయింట్లో వడ్లుదంచాలి రమ్మనిపిల్చాడు. నాకు కులాసాలేదు రానన్నాను. దౌర్జన్యంగారాకపోతే చూడ్డాంగా అంటూవెళ్లాడు రేపుమధ్యాహ్నం వడ్లుదంచాలంటూ'

'నీకేంభయంలేదు. రానను.'

## 3

మఱునాడు రాముడు కూలికెళ్లాడేకాని వాడి ప్రాణంఅంతా పెళ్లాంమీదే ఉన్నది. నిన్నటి కాపులకాయ ఏం అపకారంచేస్తుందోనని వాడిమనసు భయాకులం అయిపోయింది. 8 గంటలకు కూలిలో ప్రవేశించాడు రెండుగంటలసేపు మట్టుకు ఆసామిపనిచేశాడు అటుతర్వాత యజమానుడిదగ్గిరకు వెళ్ళి. అయ్యా! నాకు కులాసగాలేదు. దాన్ని లెక్కచేయకుండా డబ్బులమీద ఆసచొప్పున వొచ్చాను బుద్దితక్కువయి. సెలవిప్పిస్తే వెళ్ళిపోతాను, అని విన్నవించుకున్నాడు. కాని లాభంలేకపోయింది. మనసాములు కూలివాళ్ళమీదచూపే సహజ దౌర్జన్యంతో ఆయన ససేమిరా అన్నాడు. రాముడు మనసు ముందుకు పరుగెత్తుతుంది. 'పెబూ నేనుండనండీ' అని దోవచూచుకో మొదలుపెట్టాడు. ఆసామి నట్టేట ముంచుతావా అంటూ వెంట పరుగెత్త ప్రారంభించాడు. రాముడు చిక్కలేదు. రైతు ప్రక్కగావచ్చి రాముడి కాళ్ళకు నూటిగా లావాంటి కఱ్ఱ గిరాటు పెట్టాడు. అది వాడి మోకాళ్ళక్రింద తగిలి చాలా బాధపెట్టింది. అట్లాగే ముందుకు లాగుతూన్న అనురాగ శృంఖలాలబలంవల్ల పరుగెత్తుకపోయాడు చెట్టుదగ్గరకు రాముడు.

ఇంతలో అనుకున్నంతపని జరుగుతూనే ఉంది. ఇక్కడ. వరలచ్చిమీద కాపాయన దౌర్జన్యం చూపుతున్నాడు. రాముడు వచ్చి వ్రాలాడు. వరలచ్చికి ధైర్యంఒచ్చింది. వెనుకనుండి తరుముతూఉన్న రైతుకూడా విచ్చేసి పోట్లాడ బూనుకొన్నాడు పాపం. ఈ స్థితిలో ఆపేదదంపతుల గతి ఎలాఉంటుందో ఏంచెప్పను. కొడ్తారేమో ఆసాములని దడిసి అయ్యా! మీఊరికీ మీకూ దణ్ణాలు. మమ్మల్ని వదిలిపెట్టండిబాబూ! అంటూ వరలచ్చిని చంకనేసుకొని రాముడు పిక్కబలం చూపేడు. వీళ్ళింక ఏంచేస్తారు? తమదౌర్జన్యం సాగలేదని వాళ్ళ నీతివిశేషానైనా గమనించకుండా గృహాభిముఖులైనారు. వరలచ్చికీ రాముడికీ వాళ్ళ గూగణాలే వేఱు చోట తావుచూపినవని తరువాత తెలిసింది.